
**అధ్యక్షులు హెన్రీ బి. ఐరింగ్ చేత**
ప్రథమ అధ్యక్షత్వములో మొదటి సలహాదారులు



# నిజమైన శిష్యులమగుట

ప్రతీ సంస్కార సమావేశములో, రక్షకుని ఎల్లప్పుడు జ్ఞాపకముంచుకుంటామని, ఆయన ఆజ్ఞలు పాటిస్తామని పరలోక తండ్రికి వాగ్దానము చేసే ఆధిక్యతను మనము కలిగియున్నాము, ఆవిధంగా మనము ఆయన ఆత్మను ఎల్లప్పుడు మనతో కలిగియుంటాము (మొరోనై 4:3; 5:2; సి మరియు ని 20:77, 79). ఆయన నామమును మనపై తీసుకొన్నప్పుడు ఆయనను జ్ఞాపకముంచుకొనుట మనకు సహజముగా ఎల్లప్పుడు వచ్చును. ఆయన నామములో ఇతరులకు మనము సేవ చేసినప్పుడు, ఆయన పరిశుద్ధ వాక్యమును చదివినప్పుడు, మనము చేయాలని ఆయన కోరుతున్న దానిని తెలుసుకొనుటకు ప్రార్థించినప్పుడు ప్రత్యేకంగా అనేక విధానాలలో మనము ఆయన నామమును మనపై తీసుకుంటాము.

ఒక యువకునికి నేను బాప్తీస్మమిచ్చినప్పుడు నాకది జరిగింది. ఆయన సువార్తను బోధించుటకు, ఆయన గురించి, మరియు ఆయన నిజమైన సంఘము గురించి సాక్ష్యమిచ్చుటకు రక్షకునిచేత నియమించబడిన సేవకులచేత ఒక మిషనరీగా పిలవబడ్డానని నేను ఎరుగుదును. అతడు రక్షకునియందు విశ్వాసముతో పశ్చాత్తాపపడి, మరియు ఆయన నియమించిన సేవకులలో ఒకరిచేత బాప్తీస్మము పొందినప్పుడు, యేసు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్త శక్తి ద్వారా అతడు శుద్ధి చేయబడతాడని నా మిషనరీ సహవాసి, నేను ఆ యువకునికి వాగ్దానము చేసాము.

బాప్తీస్మపు తొట్టె నీళ్ళలో నుండి ఆ యువకుడిని నేను పైకెత్తినప్పుడు, అతడు నా చెవిలో ఇలా చెప్పాడు, “నేను శుద్ధిగా, నేను శుద్ధిగా ఉన్నాను.” ఆ క్షణములో, యొర్దాను నదిలో బాప్తీస్మమిచ్చు యోహాను ద్వారా రక్షకుని యొక్క బాప్తీస్మమును నేను గుర్తుచేసుకున్నాను. ఇంకా ఎక్కువగా, పునరుత్థానము చెందిన మరియు జీవముగల రక్షకుని యొక్క రక్షించే కార్యమును---యోహాను చేసినట్లుగా, పరిశుద్ధాత్మ చేత నేను చేస్తున్నానని నేను గుర్తుచేసుకున్నాను.

నాకు, మనలో ప్రతీఒక్కరికి, రక్షకుని జ్ఞాపకముంచుకొనుట మన జ్ఞానము మరియు ఆయనతో అనుభవాలపై ఆధారపడుటను మించినది కావచ్చు. ఇప్పుడు మనల్ని ఆయనకు దగ్గరగా చేయు ఎంపికలను మనము ప్రతీరోజు చేయగలము.

లేఖనాలను చదవటం తేలికైన ఎంపిక కావచ్చు. ఆవిధంగా చేయటం ద్వారా, మనము ఆయనకు దగ్గరగా ఉన్న భావనలను పొందగలము. నాకైతే, మోర్మన్ గ్రంథము చదివినప్పుడు, సన్నిహితత్వము ఎక్కువ తరచుగా వచ్చును. 2 నీఫై అధ్యాయాలలో నేను చదివిన మొదటి నిముషాలలో, నీఫై మరియు లీహైలు రక్షకుని వ్యక్తిగతంగా ఎరిగినట్లుగా ఆయనను వర్ణించు వారి స్వరములను నేను నా మదిలో వింటాను. ఒక సన్నిహిత భావన కలుగుతుంది.

మీకైతే, లేఖనాలలో మిగిలినవి ప్రత్యేకంగా ఆయన దగ్గరకు మిమ్మల్ని ఆకర్షించును. కానీ దేవుని వాక్యమును, రక్షకుని గుర్తుంచుకొనుటకు దీనమనస్సుతో, మరియు నిజమైన ఉద్దేశముతో ఎప్పుడైన, ఎక్కడైన మీరు చదివినప్పుడు, మీ అనుదిన జీవితంలో ఆయన నామమును మీపై తీసుకోవాలనే మీ కోరికను పెంచుకుంటారు.

ఆ కోరిక మీరు ప్రభువు యొక్క సంఘములో సేవ చేయు విధానమును మార్చును. చిన్న పిలుపుగా కనబడిన దానిని నెరవేర్చుటలోకూడ సహాయపడుటకు మీరు పరలోక తండ్రికి ప్రార్థిస్తారు. మిమ్మల్ని మీరు మరచి, మీరు సేవ చేయుటకు పిలవబడిన వారి కొరకు రక్షకుడు కోరిన దానిపై ఎక్కువ దృష్టిసారించే సామర్థ్యమే మీరు కోరే సహాయము.

మా పిల్లలకు సేవ చేయుటలో, సువార్త మాత్రమే ఇవ్వగల శాంతిని కనుగొనుటకు వారికి ఎలా సహాయపడాలో నేను ప్రార్థించినప్పుడు, ఆయన హస్తము మరియు ఆయన సన్నిహితత్వమును నేను అనుభూతిచెందాను. అటువంటి క్షణములందు, నేను విజయవంతుడైన తండ్రిగా చూడబడుటకు తక్కువ శ్రద్ధ చూపాను, కానీ నా పిల్లల విజయము మరియు శ్రేయస్సు గురించి నేను లోతైన శ్రద్ధ వహించాను.

రక్షకుడు వారికేమిస్తారో దానిని మనము సేవ చేయు వారికిచ్చుటకు కోరిక, యేసు క్రీస్తు నామములో నిజముగా పరలోక తండ్రిని వేడుకొనుటకు వారిని నడిపించును. రక్షకుని

నామములో, ఆయనయందు విశ్వాసముతో---ఆ విధానములో మనము ప్రార్థించినప్పుడు---తండ్రి జవాబిచ్చును. ఆయన పరిశుద్ధాత్మను మనల్ని నడిపించుటకు, ఓదార్చుటకు, మరియు ప్రోత్సహించుటకు పంపును. ఆత్మ ఎల్లప్పుడు రక్షకుని గూర్చి సాక్ష్యమిచ్చును కనుక (3 నీఫై 11:32, 36; 28:11; ఈథర్ 12:41), మన పూర్ణ హృదయము, మనస్సు, మరియు బలముతో ప్రభువును ప్రేమించుటకు మన సామర్థ్యము హెచ్చగును (మార్కు 12:30; లూకా 10:27; సి మరియు ని 59:5 చూడుము).

ఆయన వాక్యమును విందారంగించుట, మరియు ఆయన నామముపై విశ్వాసముతో ప్రార్థించినప్పుడు ప్రతీరోజు దీవెనలు మరియు ప్రస్తుతము జ్ఞాపకముంచుకొనుట వలన దీవెనలు నెమ్మదిగా మరియు స్థిరముగా వచ్చును. ఈ జ్ఞాపకముంచుకొనుట మనము ఈ భూమిమీద ఆయన రాజ్యములో మరియు రాబోయే మహిమగల రాజ్యములో తరువాత ఆయన తండ్రితో ప్రభువైన యేసు క్రీస్తు యొక్క నిజమైన శిష్యులగుటకు మనల్ని రూపించును.

---

**ఈ సందేశమునుండి బోధన**

ఆయనకు దగ్గరగుటకు అనుదినము ఎంపికలు చేయుట ద్వారా రక్షకుని ఎల్లప్పుడు జ్ఞాపకముంచుకొనమని అధ్యక్షులు ఐరింగ్ మనకు ఉపదేశిస్తున్నారు. మీరు బోధించువారితో, మీరు సంస్కార ప్రార్థనలు చదవవచ్చు, అది ఆయనను జ్ఞాపకముంచుకొను నిబంధనను సంక్షిప్తపరచును (మొరోనై 4:3; 5:2; సి మరియు ని 20:77, 79). ప్రతీరోజు రక్షకుని జ్ఞాపకముంచుకొనుటకు వారు చేయగల విషయాల జాబితాను వ్రాయమని మీరు బోధించువారిని ఆహ్వానించుటకు ఆలోచించుము. ఒకరినొకరి విజయము మరియు శ్రేయస్సు కొరకు పరలోక తండ్రికి ప్రార్థించుటకు వారిని ఆహ్వానించుటకు కూడ మీరు ఆలోచించవచ్చు. అదేవిధంగా వారి కొరకు ప్రార్థించుటకు ఆలోచించుము.

## యువత

### ప్రతీరోజు ప్రభువును జ్ఞాపకముంచుకొనుట

స్నేహితులు, ఇంటిపనులు, హోమ్ వర్క్, టీవి---మన ఆసక్తిని కోరే అనేక విషయాలున్నాయి. కానీ ప్రతీవారము, (మనము) పరలోక తండ్రితో "(ఆయన కుమారుడైన, యేసు క్రీస్తును) ఎల్లప్పుడు జ్ఞాపకముంచుకొంటామని" (సి మరియు ని 20:79) వాగ్దానము చేస్తున్నాము.

రక్షకుని జ్ఞాపకముంచుకొనుటకు మనకు సహాయపడుటకు మనము "ప్రతీరోజు ఎంపికలు చేయగలమని" అధ్యక్షులు ఐరింగ్ చెప్పుచున్నారు. ఈ నెల ప్రతీరోజు రక్షకుని ఎక్కువగా జ్ఞాపకముంచుకొనుటకు ఒక లక్ష్యముంచుటకు ఆలోచించుము. మీరొక క్యాలండరును చేసి, ఆయనతో మీ అనుబంధమును నిర్మించుటకు ఒడంబడిక చేయుము. లేఖనాలు చదవటం, విశ్వాసమునందు ప్రార్థన చేయుట, మరియు రక్షకునికి, ఇతరులకు సేవ చేయుట వంటి వాటి జాబితాను అధ్యక్షులు ఐరింగ్ ఇస్తున్నారు. దినచర్య పుస్తకము వ్రాయటం, సంఘ సమావేశాలకు హాజరగుట, సర్వసభ్య సమావేశము వినుట, దేవాలయముకు వెళ్ళుట, కీర్తనలు పాడుట---జాబితా కొనసాగుతుంది. రక్షకుని ప్రతీదినము మనము జ్ఞాపకముంచుకొన్నప్పుడు, "దీవెనలు నెమ్మదిగా మరియు స్థిరముగా వచ్చును. . . . (మరియు) ప్రభువైన యేసు క్రీస్తు యొక్క నిజమైన శిష్యులగుటకు మనల్ని రూపించునని," అధ్యక్షులు ఐరింగ్ వాగ్దానమిస్తున్నారు.

## పిల్లలు

### అమితమైన ప్రేమ

మనము లేఖనాలు చదివినప్పుడు లేక ప్రార్థించినప్పుడు, పరలోక తండ్రి మరియు యేసు క్రీస్తు మనల్ని ఎంతగా ప్రేమిస్తున్నారో మనము అనుభూతిచెందుతాము. ఒక పెద్ద హృదయాకారము లోపల కొన్ని చిన్న హృదయాలను గీయుము. మీరు ప్రార్థించి లేక లేఖనాలు చదివిన ప్రతీసారీ ఒక హృదయములో రంగు వేయుము. పరలోక తండ్రి మరియు యేసు క్రీస్తుకు దగ్గరగా భావించుటకు ఇంకా మీరేమి చేయగలరు?

© 2017 చే అన్ని హక్కులు కలిగియున్నది. అమెరికాలో ముద్రించబడింది. ఆంగ్ల ఆమోదము: 6/16. అనువాద ఆమోదము: 97930 421 యొక్క అనువాదము

# తప్పిపోయిన వారిని ప్రేమతో హత్తుకొనుట

విశ్వాసము, కుటుంబము, ఉపశమనము

ప్రార్థనాపూర్వకంగా ఈ విషయములను చదివి, దేనిని పంచుకోవాలో తెలుసుకొనుటకు ప్రేరేపణ కొరకు వెదకండి. ఉపశమన సమాజము యొక్క ఉద్దేశమును గ్రహించుట నిత్యజీవము యొక్క దీవెనల కొరకు దేవుని యొక్క కుమార్తెలను ఎలా సిద్ధపరచును?

"వాస్తవమేదనగా పరిపూర్ణమైన కుటుంబాలు ఏవీ లేవు. . . . " అని ప్రథమ అధ్యక్షత్వములో రెండవ సలహాదారులైన అధ్యక్షులు డీటర్ ఎఫ్. ఉఖ్‌డార్ఫ్ చెప్పారు. "మీ కుటుంబము ఎదుర్కొనే సమస్య ఏదైనప్పటికిని, వాటిని పరిష్కరించుటకు మీరు తప్పక చేయాల్సింది ఏదైనను, పరిష్కారానికి ఆరంభము మరియు ముగింపు దాతృత్వము, క్రీస్తు యొక్క శుద్ధమైన ప్రేమ."1

సువార్తలో పూర్తిగా పాల్గొనని వారి గురించి, ఉపశమన సమాజపు మాజీ ప్రధాన అధ్యక్షురాలైన లిండా కె. బర్టన్ చెప్పారు, పరలోక తండ్రి తన పిల్లలందరిని ప్రేమిస్తున్నారు. . . . మార్గములో ఉన్నా, లేకున్నా, ఎక్కడున్నప్పటికిని---వారు ఇంటికి తిరిగి రావాలని ఆయన కోరుతున్నారు."2

"(మీ పిల్లలు) ఎలా తప్పిపోయినప్పటికిని, . . . మీరు వారితో మాట్లాడినప్పుడు, కోపముతో దానిని చేయవద్దు, దూషించే ఆత్మతో, దానిని కఠినముగా చేయవద్దు," అని అధ్యక్షులు జోసెఫ్ ఎఫ్. స్మిత్ (1838—1918) బోధించారు. "వారితో దయగా మాట్లాడుము."3

10 వెండి నాణెములు కలిగియుండి మరియు ఒక నాణెమును పోగొట్టుకొనిన వారికి రక్షకుని ఉపదేశమును డెబ్బది యొక్క ఎల్డర్ బ్రెంట్ హెచ్. నీల్సన్ పునరుద్ఘాటించారు: "మీరు దానిని కనుగొనేంత వరకు వెదకుము. తప్పిపోయిన ఒకరు మీ కుమారుడు, లేక మీ కూతురు, మీ సహోదరుడు లేక సహోదరి అయితే, . . . మనము చేయగల సమస్తము చేసిన తరువాత, మన పూర్ణ హృదయాలతో ఆ వ్యక్తిని మనము ప్రేమించాలి. . . .

"మన జీవితాలలో తప్పిపోయిన వారిని ఎలా సమీపించాలో తెలుసుకొనుటకు బయల్పాటును, మరియు అవసరమైనప్పుడు, సహనము కలిగియుండుటకు మరియు, తప్పిపోయిన వారిని మనము ప్రేమించి, కావలికాసి, వేచియున్నప్పుడు, మన పరలోకమందున్న తండ్రి మరియు ఆయన కుమారుని యొక్క ప్రేమను నేను, మీరు పొందెదముగాక."4

ప్రథమ అధ్యక్షత్వములో మొదటి సలహాదారులు అధ్యక్షులు హెన్రీ బి. ఐరింగ్ ఇలా చెప్పారు: "నేను ప్రేమించిన ఒకరు ప్రాయశ్చిత్తము యొక్క శక్తిని కోరి, భావిస్తారని, నేను విశ్వాసముతో ప్రార్థించాను. వారి సహాయము కొరకు మానవ దేవదూతలు రావాలని నేను విశ్వాసముతో ప్రార్థించాను, మరియు వారు వచ్చారు.

"దేవుడు తన బిడ్డలలో ప్రతీఒక్కరిని రక్షించుటకు మార్గమును రూపొందించాడు."5

### *అదనపు లేఖనాలు మరియు సమాచారము*

మత్తయి 18:12; ఆల్మా 31:35; 3 నీఫై 13:32; సి మరియు ని 121:41–42

### వివరణలు


1. Dieter F. Uchtdorf, "In Praise of Those Who Save," *Liahona,* May 2016, 79, 80.
2. Linda K. Burton, in Sarah Jane Weaver, "Sister Burton, Sister Wixom Visit Church's Pacific Area," Church News, Apr. 2, 2013, .
3. *Teachings of Presidents of the Church: Joseph F. Smith* (1998), 254.
4. Brent H. Nielson, "Waiting for the Prodigal," *Liahona,* May 2015, 103.
5. Henry B. Eyring, "To My Grandchildren," *Liahona,* Nov. 2013, 71.


### *దీనిని పరిగణించుము*

సువార్త యొక్క సూత్రములు జీవించుటకు ఇష్టపడని వారిపట్ల దాతృత్వమును చూపుట మనము ఎలా కొనసాగించగలము?

© 2017 చే అన్ని హక్కులు కలిగియున్నది. అమెరికాలో ముద్రించబడింది. ఆంగ్ల ఆమోదము: 6/16. అనువాద ఆమోదము: 97930 421 యొక్క అనువాదము